విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, బుధవారం 02, ఆగస్టు 2023

టీడీపీని ఆదరించండి...అభివృద్ధి చేసి చూపిస్తా

విశాలాంధ్ర - నందికొట్కూరు : గత నాలుగేళ్ల వైసీపీ పాలనలో నందికొట్కూరు నియోజకవర్గం ఏమాత్రం అభివృద్ధి చెందలేదని, ప్రజలు విన్నవించిన పలు సమస్యలను తాము అధికారంలోకి వస్తే నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసి చూపిస్తానని అందుకే టిడిపిని ఆదరించాలని టిడిపి అధినేత మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అన్నారు. మంగళవారం సాగునీటి సందర్శన పర్యనార్థం సందర్భంగా మధ్యాహ్నం 12గంటల సమయంలో టిడిపి అధినేత మాజీ మాజీ ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు నందికొట్కూరు పట్టణనికి చేరుకున్నారు. నియోజకవర్గ నేతలు నంద్యాల పార్లమెంట్ ఇంచార్జ్ మాండ్ర శివానందరెడ్డి, గౌరు వెంకటరెడ్డి ఆధ్వర్యంలో భారీ జన సమీకరణతో అపూర్వ స్వాగతం పలికారు . పట్టణంలోని కొత్త బస్టాండ్ నుండి ప్రారంభమైన చంద్రబాబు రోడ్ షో భారీ జన సందోహం నడుమ పటేల్ సెంటర్ కు చేరుకుంది. నియోజకవర్గ టిడిపి నేతలు భారీ గజమాలతో ఆయనకు సత్కరించారు . నందికొట్కూరులో చంద్రబాబు పర్యటన కార్యకర్తలకు ఫుల్ జోష్ నింపడం జరిగింది. అశేష జనవాహిని ఉద్దేశించి టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ రాష్ట్రంలో జరిగే ప్రాజెక్టుల విధ్వంసం, రైతాంగానికి జరుగుతున్న అన్యాయాన్ని ఎత్తిచూపడానికి ప్రాజెక్టుల సందర్శన భాగంగా నేడు నందికొట్కూర్‌కి రావడం జరిగిందన్నారు. నాడు నియోజకవర్గంలోనే ముచ్చుమర్రి, ఎత్తిపోత ల పథకాన్ని హంద్రీనీవా, ఎస్సార్ బీసీ, తెలుగు గంగ, గుండ్రేవుల, పట్టిసీమ తదితర ప్రాజెక్టులను నిర్మించి రైతులకు త్రాగు, సాగు నీరు అందించిన ఘనత టిడిపి పార్టీకే దక్కిందన్నారు. ఒక్క ఛాన్స్ తో అధికారాన్ని ఛాన్స్ దక్కించుకున్న సైకో జగన్ పోయినప్పుడే రాష్ట్ర అభివృద్ధి ప్రజల సంక్షేమం సాధ్యమని వైసిపి పార్టీని అంతం చేసేందుకు అందుకు తగిన విధంగా పార్టీ శ్రేణులు అభిమానులు కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. మాజీ మంత్రి దేవినేని ఉమా మహేశ్వర రావు, భూమా అఖిలప్రియ, మాజీ ఎమ్మెల్యేలు గౌరు చరిత వెంకటరెడ్డి, కోట్ల సుజాతమ్మ, భూమా బ్రహ్మానందరెడ్డి, అసెంబ్లీ ఇంచార్జ్ గిత్త జయ సూర్య, బండి జయరాజ్, అధికార ప్రతినిధి కాకరవాడ చిన్న వెంకటస్వామి, ఖాతా రమేష్ రెడ్డి, పల్లె రఘురాం రెడ్డి, షకీల్ అహ్మద్, మూర్తుజావలి, లాయర్ జాకీర్ హుస్సేన్, గిరీశ్వర్ రెడ్డి, మహేశ్వర్ రెడ్డి, మహేష్ నాయుడు, వెంకటేశ్వర్ల యాదవ్, విఖ్యాత్ రెడ్డి, కే ఈ శ్యాంబాబు, దేవల్ల మురళి, వివిధ నియోజకవర్గాల కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

పండ్ల తోటలను పరిశీలించిన అధికారులు

విశాలాంధ్ర - నందికొట్కూరు : మండల పరిధిలోని వడ్డెమాను, కోనేటమ్మ పల్లె, బొల్లవరం గ్రామాలలో ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన పండ్ల తోటలను మంగళవారం జిల్లా అంబుడ్స్ పర్సన్ పరిశీలించారు. ఆ గ్రామాలలో రైతులు ఉపాధి హామీ పథకం కింద నిమ్మ, చీని, కొబ్బరి తోటలు వేసుకున్న వాటిని క్షేత్రస్థాయిలో పరిశీలించి రైతులతో మాట్లాడడం జరిగింది. పండ్ల తోటలో సాగు ద్వారా 100% సబ్సిడీని పొంది మంచి లాభాలు పొందవచ్చని రైతులకు సూచించారు. రైతులకు అంతర్ పంటలు, మొక్కల సంరక్షణ గురించి సూచనలు ఇవ్వడం జరిగింది. ఈయనతోపాటు ఏపీవో అలివేలు మంగమ్మ, ఈసీ షబానా, ఉపాధి సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

సాగు, త్రాగునీరుకు అధిక ప్రాధాన్యత

విశాలాంధ్ర - ప్యాపిలి : డోన్ నియోజకవర్గానికి ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి సాగు, త్రాగునీరుకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని జెడ్పిటిసి బోరెడ్డి శ్రీరామ్ రెడ్డి, డైరెక్టర్ బోరెడ్డి పుల్లారెడ్డి, మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ మెట్టువెంకటేశ్వర్ రెడ్డి, డోన్ మార్కెట్ యార్డ్ చైర్మన్ నారాయణమూర్తి, సచివాలయ మండల అధ్యక్షులు బోరా మల్లికార్జున్రెడ్డి, సొసైటీ చైర్మన్ బోరెడ్డి రాము, అన్నారు. మంగళవారం వీరి ఆధ్వర్యంలో మండల పరిధిలో ఉన్న ప్రజా ప్రతినిధులు సర్పంచులు, ఎంపీటీసీలు తరలి వెళ్లారు. డోన్ నవనిర్మాణ యాత్రలో భాగంగా300కోట్లతో గోరుకల్లు రిజర్వాయర్ నుంచి డోన్ నియోజకవర్గంలోని 138 గ్రామాల ప్రజలకు ఇంటిం టికి శుద్ధమైన తాగు నీరు అందించే వాటర్ గ్రిడ్ పనులను పరిశీలించారు. బుగ్గానిపల్లి వద్ద ఏర్పాటు చేసిన ఫిల్టర్ ప్లాంట్ ను పరిశీలించారు. డోన్‌లో నిర్మించిన నగరవానాన్ని సందర్శించారు. డోన్‌లో 100 కోట్లతో నిర్మిస్తున్న 100పడకల ఆసుపత్రి, గురుకుల పాఠశాల, వెంగళంపల్లి చెరువు వద్ద టూరిజం అభివృద్ధి పనులు, హుస్సే నాపురంలో 16కోట్లతో నిర్మిస్తున్న వెటర్నరీ పాలిటెక్నిక్ కళాశాల, షేపర్డ్ ట్రైనింగ్ సెంటర్ పరిశీలించారు.ఏ నాయకుడు చేయలేని పనులు మా మంత్రి బుగ్గన రాజేంద్రనాథరెడ్డి చేశారని ఎంతమంది పాలకులు వచ్చారు కానీ అభివృద్ధి మాత్రం శూన్యమని వారన్నారు. చేసిన అభివృద్ధిని చూసి ప్రజాప్రతినిధులు సంతోషం వ్యక్తం చేశారు. నియోజకవర్గాన్ని ఆదర్శ నియోజకవర్గంగాతీర్చిదిద్దెందుకుమంత్రిచేస్తున్న కృషి అభినందనీయమన్నారు.వైసిపి నాయకులు రాజా మురళి, గండికోట చిన్న రామాంజనేయులు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మణిపూర్‌లో మహిళల మానప్రాణాలను కాపాడండి

విశాలాంధ్ర - బేతంచెర్ల రూరల్ : మణిపూర్ రాష్ట్రంలో మహిళల మానప్రాణాలను కాపాడాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఉదయ్ ఆధ్వర్యంలో స్థానిక బేతంచెర్ల పట్టణంలోని కొత్త బస్టాండ్ నుండి పాత బస్టాండ్ వరకు విద్యార్థినీలతో ర్యాలీ నిర్వహించి అనంతరం మానవహారంగా ఏర్పడి నిరసన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఏఐవైఎఫ్ రాష్ట్ర సమితి సభ్యులు భార్గవ్ యన్నా హాజరై మాట్లాడుతూ మణిపూర్ రాష్ట్ర వ్యాప్తంగా శాంతిభద్రతలు కాపాడటంలో కేంద్రం,రాష్ట్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ఘోరంగా వైఫల్యం చెందాయని,మహిళలను నడిరోడ్డు మీద నగ్నంగా ఊరేగిస్తే కూడా ఈ దేశ పౌరులను కాపాడాల్సిన ప్రధానమంత్రి ఘటనపై స్పందించకపోవడం నీతిమాలిన చర్యగా అభివర్ణించారు.మహిళలను నగ్నంగా ఊరేగిస్తున్నా చలనం లేకుండా మౌనం వహించడానికి బాధ్యత వహిస్తూ ప్రధాని నరేంద్ర మోడీ,హోం మంత్రి అమిత్ షా తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ మండల నాయకులు ప్రదీప్,విజయ్, ఎల్లకృష్ణ,దిలీప్, శ్రీకర్,నవీన్,చక్రి,రాజేష్,రాజు,నందు,తరుణ్,ప్యాం సిమెంట్స్, జ్ఞాన సరస్వతి కళాశాలల విద్యార్థినీలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

దేవత మూర్తులకు ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర - శ్రీశైలం : ప్రముఖ సేవ క్షేత్రంగా విరాజిల్లుతున్న శ్రీశైలంలో ప్రముఖ శైవ క్షేత్రంగా విరాజిల్లుతున్న శ్రీశైలం మహా క్షేత్రంలో అధిక శ్రావణ మాస శుద్ధ పౌర్ణమి పురస్కరించుకొని పరివార దేవతామూర్తులైన నందీశ్వరునికి బయలు వీరభద్ర స్వామికి భ్రమరాంబా దేవికి లక్ష కుంకుమార్చన సుబ్రహ్మణ్య స్వామికి విశేష పూజలు ఊయల సేవ పల్లకి సేవ కార్యక్రమాలను లోక కళ్యాణి కాంక్షిస్తూ ప్రత్యేక పూజలు జరుపబడ్డాయి.

నాటుసారా స్వాధీనం వ్యక్తి అరెస్ట్

విశాలాంధ్ర - అవుకు : కొండమ నాయన పల్లి గ్రామానికి చెందిన బనావత్ రామ పుల్లయ్య నాయక్ అనే వ్యక్తి 30లీటర్ల నాటు సారాను మోటార్ సైకిల్‌పై తరలిస్తుండగా ఉప్పలపాడు సమీపంలో కాపు కాచి నాటు సారాను స్వాధీనం చేసుకొని వ్యక్తిని అరెస్టు చేసినట్లు బనగానపల్లె సెబ్ సిఐ సుభాషిని పేర్కొన్నారు. సీఐ సుభాషిని మాట్లాడుతూ స్వాధీనం చేసుకున్న వాహనాన్ని సీజ్ చేశామన్నారు. నాటు సారాను తయారుచేసిన, అమ్మిన,రవాణా చేసిన చట్టపరమైన చర్యలు తీసుకొని కేసులు నమోదు చేసి జైలుకు పంపిస్తామన్నారు. నాటుసారాపై నిరంతరం దాడులు చేస్తామని వెల్లడించారు.ఈ దాడుల్లో సెబ్ సీఐతో పాటు,సెబ్ ఎస్సై దౌలత్ ఖాన్,సిబ్బంది పాల్గొన్నారు.

పులి సంచారం వట్టి వదంతులే

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : పట్టణంలోని సత్రం వీధిలోని దాల్ మిల్లు సమీపంలో సోమవారం రాత్రి చిరుతపులి సంచరించినట్లు వచ్చిన వార్తలు అవాస్తవాలని రుద్రవరం ఫారెస్ట్ రేంజ్ అటవీ శాఖ అధికారి శ్రీనివాసుల రెడ్డి స్పష్టం చేశారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ స్థానికులు కొందరు తాము చిరుతపులిని ప్రత్యక్షంగా చూసినట్లు పోలీసులకు, అటవీశాఖ అధికారులకు సమాచారం ఇవ్వడంతో ఆళ్లగడ్డ టౌన్ సిఐ రమేష్ బాబు, సిబ్బంది, అటవీశాఖ అధికారులు సిబ్బంది గత రాత్రి దాలు మిల్లు పరిసరాలను మొత్తం పరిశీలించడం జరిగిందని ఈ ప్రాంతంలో ఎక్కడ కూడా పులి సంచరించిన అడుగు జాడలు గాని, వాటికి సంబంధించిన పాదముద్రలు కానీ ఇతర అనవాళ్లు కానీ తమకు ఎక్కడ లభ్యం కాలేదని ఫారెస్ట్ అధికారి శ్రీనివాసుల రెడ్డి పేర్కొన్నారు. స్థానికులు ఒకవేళ జంగుపిల్లిని చూసి కూడా పులి అని భ్రమపడి ఉండవచ్చన్నారు. నల్లమల అటవీ ప్రాంతం ఇక్కడికి సుమారు 15కిలోమీటర్ల దూరంలో ఉండడం వల్ల అక్కడినుండి పట్టణంలోకి పులి ప్రవేశించే అవకాశం ఏమాత్రం లేదని ఆయన స్పష్టం చేశారు.ఈ విషయంపై ప్రజలెవరు భయాం దోళన చెందవలసిన అవసరం లేదన్నారు.రుద్రవరం ఫారెస్ట్ రేంజ్ అధికారి శ్రీపతి నాయుడు ఆదేశాల మేరకు తమ సిబ్బంది పరిసర ప్రాంతాల్లో గట్టి నిఘా ఏర్పాటు చేసినట్లు ఆయన వివరించారు.

రాయలసీమ ప్రాజెక్టులను నాశనం చేసిన ద్రోహి జగన్మోహన్ రెడ్డి

విశాలాంధ్ర - పాములపాడు : రాయలసీమ ప్రాజెక్టుల నాశనం చేసిన ద్రోహి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి టిడిపి జాతీయ అధ్యక్షులు రాష్ట్ర ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబు నాయుడు విమర్శించాడు, సాగునీటి ప్రాజెక్టుల ఎగ్జామ్స్ పై యుద్ధభేరిలో భాగంగా ఉమ్మడి కర్నూలు జిల్లాలో ముచ్చుమర్రి మరియు ప్రాజెక్టుల విధ్వంసం పై ప్రజా చైతన్య యాత్ర మంగళవారం నిర్వహించారు అందులో భాగంగా ముందుగా ముచ్చుమర్రి ఎత్తిపోతల పథకాన్ని సందర్శించిన తర్వాత మండలంలోని బనకచర్ల హెడ్ రెగ్యులేటర్లు పరిశీలించారు అనంతరం రైతులు మరియు ప్రత్యేక మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని నీటి ప్రాజెక్టు పై ప్రొజెక్టర్ ద్వారా వివరిస్తూ ప్రాజెక్టుల అనుసంధానం ద్వారా రాష్ట్రానికి, రాయలసీమలోని ప్రతి ఎకరాకు నీరు అందించేందుకు ఆనాడు తెలుగుదేశం ప్రభుత్వంఅనీ పోతిరెడ్డిపాడు నుండి కృష్ణా జలాలను రెగ్యులేటర్ నుండి తెలుగు గంగా ఎస్సార్ బీసీ ఏర్పాటుచేసి రాయలసీమకు నిరుందించామన్నరు, అంతేగాకుండా హంద్రీ నీవా గుండ్రేవుల ప్రాజెక్టుకు శంకుస్థాపన, సుంకేసుల డ్యాము తదితర వాటి ద్వారా రాయలసీమకు నీరు అందించేందుకు కృషి చేస్తే జగన్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రాజెక్టును నాశనం చేసి కనీసం రెండు పర్సెంట్ కూడా నిధులు ఖర్చు చేయాలని తెలిపారు, అంతేకాకుండా రైతులకు అన్ని విధాల తెలుగుదేశం ప్రభుత్వం కృషి చేస్తే ఈనాడు జగన్ ప్రాజెక్టులను చూసి రైతుల పంపు చెట్లకు మీటర్లు బిగించి కరెంటు బాదుతున్నాడని ఆయన తెలిపారు. జిల్లాలోని పశ్చిమ ప్రాంతాలకు నీరు అందించేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు, టిడిపి ది ముందుచూపు విజయ ఎనైతే వైసీపీకి రివర్స్ పాలనని తెలిపారు రాష్ట్రంలో మరి రాయలసీమలో ప్రాజెక్టులు నిర్మాణం కావాలంటే తెలుగుదేశం ప్రభుత్వం రావాలని సైకో పాలన పోవాలని ఆయన పిలుపునిచ్చారు, రైతులు మాట్లాడుతూ సంగమే శ్వరం దగ్గర సిద్దేశ్వరం ప్రాజెక్టును నిర్మిస్తే రాయలసీమకు పుష్కలంగా నీరు అందించొచ్చని తెలిపారు ఆ విషయంపై పరిశోధన చేసి ప్రణాళికలు నిర్వహిస్తామని చంద్రబాబు తెలిపారు.బనగానపల్లె నియోజకవర్గం బిసి జనార్ధన్ రెడ్డి మంత్రాలయం నియోజకవర్గ తిక్క రెడ్డి, ఆళ్లగడ్డ నియోజక వర్గం అఖిల ప్రియ, నంద్యాల టిడిపి ఇన్చార్జి మండల శివానందరెడ్డి, గౌరవ వెంకట్, రెడ్డి వర్గం ఇన్చార్జి చెరితారెడ్డి, మల్లెల రాజశేఖర్, మండల టిడిపి నాయకులు బండ్లమూరి వెంకటేశ్వరరావు, తిమ్మారెడ్డి మండల నాయకులు రైతులు పాల్గొన్నారు.

ఖాతాల్లోంచి మాయమౌతున్న నగదు

విశాలాంధ్ర - చాగలమర్రి : మండలంలోని శెట్టివీడు గ్రామానికి చెందిన విశ్రాంత జవాను నాగేంద్రారెడ్డి ఖాతాలో అతనికి తెలియకుండానే రెండు దఫాలుగా రూ.20వేలు నగదు డ్రా అయ్యిందని బాధితుడు మంగళవారం ముత్యాలపాడు ఎస్బీఐ బ్యాంకులో ఫిర్యాదు చేశాడు. మండలంలోని ముత్యాలపాడు, చాగలమర్రి స్టేట్ బ్యాంకులో ఖాతాలు ఉన్న ఖాతాదారుల అకౌంట్ల నుంచి వారికి తెలియకుండానే గత కొద్ది రోజులుగా నగదు మాయం అవుతుంది. శెట్టివీడు గ్రామానికి చెందిన విశ్రాంత జవాను నాగేంద్రారెడ్డి ఖాతాలు ఇటీవల 5 రోజుల క్రితం రూ.27వేలు నగదు ఉండేది. గత మూడు రోజుల వ్యవధిలో రెండు దఫాలుగా రూ.10వేల చొప్పున రెండు సార్లు నగదు విత్ డ్రా అయ్యింది. మంగళవారం ఖాతాలో బ్యాలెన్సు చెక్ చేసుకుంటే రూ.20వేలు మాయమైనట్లు కనిపించింది. దీంతో ఖంగుతిన్న విశ్రాంత జవాను మంగళవారం ముత్యాలపాడు ఎస్బీఐ బ్యాంకులో ఫిర్యాదు చేశారు. నగదు ఏ. విధంగా డ్రా అయ్యిందో తెలియజేస్తామని బాధితుడికి వివరించారు. గ్రామాల్లో ఇలా వరుసగా పలువురి ఖాతాల నుంచి నగదు మాయం అవుతుంది. సైబర్ నేరగాళ్లతో జాగ్రత్తగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.

నేడు సీపీఐజిల్లా కార్యవర్గ సమావేశం

విశాలాంధ్ర - నంద్యాల : సీపీఐ నంద్యాల జిల్లా కార్యవర్గ సమావేశం బుధవారం నంద్యాల పట్టణంలోని సీపీఐ కార్యాలయం (స్వామి రెడ్డి భవన్) నందు నిర్వహించడం జరుగుతుందని జిల్లా కార్యదర్శి ఎన్. రంగనాయుడు పేర్కొన్నారు. ఈ సమావేశానికి సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కామ్రేడ్ జి.ఓబులేసు, కామ్రేడ్ పి.రామచంద్రయ్య, కామ్రేడ్ జగదీష్, సిపిఐ రాష్ట్ర కార్యవర్గసభ్యులు కామ్రేడ్ కె.రామాంజనేయులు ముఖ్య అతిథిలుగా పాల్గొంటారని, కావున పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు సకాలంలో హాజరు కావాలని ఆయన కోరారు.

స్మశాన వాటిక ఏర్పాటు పై ఆందోళన

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల : మండలంలోని బందార్లపల్లి గ్రామవాసులు నూతన హిందూ స్మశాన వాటిక ఏర్పాటు పై ఆందోళన చెందుతున్నారు. బీసీ,ఎస్సీ కాలనీల అతి సమీపంలో స్మశాన వాటిక ఏర్పాటు పనులపై పలువురు మహిళలు యువకులు నిరసన మంగళవారం తెలిపారు. కాలనీలో పక్కనే హిందూ స్మశాన వాటిక కోసం పనులు చేపట్టడంపై ఆందోళన చెందుతున్నారు. అక్కడ సమీపంలోనే చౌడమ్మ,కుంటెమ్మ మాత ఆలయాలు ఉన్నాయని మరోవైపు కాలనీలో ఉన్నాయని వీటి మధ్య స్మశాన వాటిక ఏర్పాటు చేయడం సబాబు కాదని కాలనీవాసులు వాపోతున్నారు. గ్రామంలో చనిపోయినవారిని అంకిరెడ్డిపల్లి గ్రామానికి వెళ్లే రహదారి సమీపంలో గ్రామానికి పడమర వైపు నాపరాతి గనుల వద్ద స్థాపన చేసేవారని వారు తెలిపారు. నేడు గ్రామానికి తూర్పు వైపు ఎస్సీ, బీసీ కాలనీల వద్ద నూతనంగా హిందూ స్మశాన వాటిక ఏర్పాటు చేయడం ఏమిటని వారు ప్రశ్నిస్తున్నారు. కొందరు గ్రామ పెద్దలు కావాలనే ఎప్పుడు లేని విధంగా స్మశాన వాటిక ఏర్పాటు చేసి బలహీన వర్గాలను భయాందోళనకు గురి చేస్తున్నారన్నారు. దళితుల, వెనుకబడిన వర్గాల అభిప్రాయాలను తెలుసుకోకుండా ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారన్నారు.స్మశాన వాటిక కోసం జరుగుతున్న పనులను రద్దుచేసి, మరోచోట స్మశాన వాటికను ఏర్పా టు చేయాలనివారు డిమాండ్ చేస్తున్నారు. సుగుణమ్మ, చెన్నమ్మ, ఓబులమ్మ, నారాయణమ్మ, రామచంద్రుడు, వెంకటరాముడు,బంగారయ్య,వీరయ్య తదితరులు నిరసన వ్యక్తం చేశారు.

సొంత నిధులతో సిమెంట్, కంకర వేయించిన హెూంగార్డు

విశాలాంధ్ర - బనగానపల్లి : సొంత నిధులతో రోడ్డు గుంతకు సిమెంట్ కంకర వేయించిన హెూంగార్డ్ రంగన్న పట్టణంలోని కొండపేట సుంకులమ్మ టర్నింగ్ లో తారు రోడ్డు గుంత పడడంతో వాహనాలు ప్రజలు ఇక్కట్లు పడుతున్నారని గమనించిన బనగానపల్లె పోలీస్ స్టేషన్ హెూంగార్డ్ రంగన్న సిమెంట్ కంకర వేయడం జరిగింది. ఈ సందర్భంగా పలువురు రంగన్నను అభినందించడం జరిగింది.

వీఆర్ఏలపైన రాసిన వార్తని ఖండిస్తున్నాం

విశాలాంధ్ర - ఆత్మకూరు టౌన్ : నంద్యాల జిల్లా ఆత్మకూరు పట్టణంలోని స్థానిక రెవిన్యూ కార్యాలయ నందు మంగళవారం వీఆర్ఏల సమావేశం ఆత్మకూరు మండలం వీఆర్ఏల అధ్యక్షుడు శ్రీనివాసులు ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు.ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ శాఖలసంఘం నంద్యాల జిల్లా కార్యదర్శి భూపాల్ మాట్లాడుతూ...ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వీఆర్ఏలకు గత టిడిపి ప్రభుత్వంలో నారా చంద్రబాబు నాయుడు వీఆర్ఏలకు 6500/- నుండి పదివేల 10,500/- రూపాయల వరకు జీతాలు పెంచారని అన్నారు. 50 నుండి 100 రూపాయలకు పెంచారని, డి ఎ 100 నుండి 300 వరకు పెంచారని పేర్కొన్నారు. గ్రేడ్ వన్ ప్రమోషన్ ఇచ్చి 45 రోజుల్లో సర్వే ట్రైనింగ్ ఇచ్చారని అన్నారు. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి వీఆర్ఏల డిఎ తొలగించారని అన్నారు. డి ఎ తొలగించడమే కాకుండా రికవరీ కింద 18300 రికవరీ చెల్లించడం జరిగిందన్నారు. వీఆర్ఏలు తమ హక్కుల కోసం పోరాడుతున్న తరుణంలో అనేక షరతులు పెట్టి పని భారం మోపుతున్నారని అసహనం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా టీఏ డీఏలను పెంచాలని రికవరీ రద్దు చేయాలని అన్నారు. లేనిపక్షంలో నంద్యాల జిల్లా కలెక్టరేట్ నందు ఆగస్టు 7 8 తేదీల్లో విఆర్ఎలందరిని సమకూర్చి నిరసన కార్యక్రమం చేపడతామని పేర్కొన్నారు.వీఆర్ఏలు లింగస్వామి, బాలమ్మ, వలి, అంజి, ముర్తుజా తదితరులు పాల్గొన్నారు.

సిమెంట్ రోడ్డు పనులు ప్రారంభం

విశాలాంధ్ర - వెలుగోడు : ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి గడప గడపలో ప్రజలకు చెప్పిన మాట ప్రకారం వెలుగోడు పట్టణంలో కోటి రూపాయల పనులు చేస్తున్నట్లు ఎంపిపి లాలం రమేష్ తెలిపారు. పట్టణంలో సి.సి. రోడ్లు, డ్రైనేజీ కాలువలు, పైప్ లైన్లు, పనులు జరుగుతాయని తెలియజేశారు.అయ్యపు రెడ్డి నగర్ లో సిమెంట్ రోడ్డు ను మంగళవారం ప్రారంభించారు. వెలుగోడు మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ వేల్పుల జయపాల్, మండల వైస్ ఎంపీపీ శంకర్ నాయక్, షంషీర్, రామ్మోహన్ రెడ్డి ,సుబ్బారెడ్డి, తెలుగు రమణ, రఘు స్వామి రెడ్డి, భాష, నాగేశ్వరరావు మరియు వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు.

ముచ్చుమర్రి ప్రాజెక్టును పరిశీలించిన చంద్రబాబు

విశాలాంధ్ర - పగిద్యాల : రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టుల విధ్వంసం పై యుద్ధభేరిలోభాగంగా నంద్యాల జిల్లా నందికొట్కూరు నియోజవర్గంలోని ముచ్చుమరి ప్రాజెక్టును మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంగళవారం పరిశీలించారు. జల వనరుల శాఖ అధికారులతో మాట్లాడుతూ ప్రాజెక్టు పురోగతిపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ముచ్చుమర్రి ప్రాజెక్టుకు టీడీపీ హయాంలో రూ.549కోట్లు ఖర్చు చేశామని గుర్తు చేశారు. కానీ వైసీపీ ప్రభుత్వం నాలుగేళ్లలో ఈ ముచ్చుమర్రికి కేవలం రూ.5కోట్లు మాత్రమే ఖర్చు చేసిందని చంద్రబాబు ఆరోపించారు. ప్రాజెక్టుల నిర్వహణ, కాల్వల మరమ్మత్తులకు కూడా కనీసం సీఎం జగన్ నిధులు కూడా ఇవ్వడం లేదని చంద్రబాబు నాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీలు పంచమర్తి అనురాధ, భూమిరెడ్డి రాం గోపాల్ రెడ్డి ,మాజీ మంత్రులు భూమా అఖిలప్రియ, దేవినేని ఉమామహేశ్వరరావు, ఎండి ఫరూఖ్, కేఈ ప్రభాకర్ ,మాజీ ఎమ్మెల్యేలు కోట్ల సుజాతమ్మ ,బీసీ జనార్ధన్ రెడ్డి ,బివి జయ నాగేశ్వర్ రెడ్డి, గౌరు చరిత, భూమా బ్రహ్మానందరెడ్డి , మీనాక్షి నాయుడు కర్నూలు ,నంద్యాల జిల్లా అధ్యక్షులు బీటి నాయుడు, మల్లెల రాజశేఖర్, టిడిపి నాయకులు కేఈ శ్యాంబాబు, ఆకేపోగు ప్రభాకరు ,ధర్మవరం సుబ్బారెడ్డి , తిక్కారెడ్డి ,భూమ జగత్ విఖ్యాత రెడ్డి, గుడిసే కృష్ణమ్మ, జిల్లా తెదేపా నాయకులు గౌరు వెంకట్ రెడ్డి ,మాండ్ర శివానంద రెడ్డి, నియోజవర్గ టిడిపి నాయకులు బండి జయరాజు,గిత్త జై సూర్య, కాకరవాడ చిన్న వెంకటస్వామి, పాల్గొన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భారీ పోలీసు బంధపోస్తు నిర్వహించారు.

విద్యార్థినికి నగదు ప్రోత్సాహం

విశాలాంధ్ర - చాగలమర్రి : పట్టణంలోని శ్రీరాఘవేంద్ర ఉన్నత పాఠశాలలో చదువుతూ 10వ తరగతిలో 572 మార్కులు సాధించి మండల ప్రథమ స్థానం కైవసం చేసుకున్న విద్యార్థిని ప్రదీక్షకు మంగళవారం ఘన సన్మానం లభించింది. స్థానిక పాఠశాలలో కరెస్పాండెంట్ సుదర్శన్రెడ్డి, ప్రధానోపాధ్యాయులు మౌలాలి ఆధ్వర్యంలో విద్యార్థినిని సన్మానించి, రూ.10వేల నగదు బహుమతిని అందజేశారు. విద్యార్థులు ఉన్నతమైన లక్ష్యాలను ముందుంచుకుని విద్యనభ్యసిస్తే అద్భుత ఫలితాలు సాధిస్తారని తెలియజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రమాదేవి, బద్రీ, విమల పాల్గొన్నారు.

పౌర్ణమిని పురస్కరించుకొని గిరి ప్రదక్షణ

విశాలాంధ్ర - శ్రీశైలం : ప్రముఖ శైవ క్షేత్రంగా విరాజిల్లుతున్న శ్రీశైల మహా క్షేత్రంలో అధిక శ్రావణమాస శుద్ధ పౌర్ణమిని పురస్కరించుకొని శ్రీశైల గిరి ప్రదక్షిణ కార్యక్రమాన్ని దేవస్థానం వారు ఎంతో వైభవంగా నిర్వహించారు ముందుగా స్వామి అమ్మ వార్ల ఉత్సవ మూర్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించి గంగాధర్ మండపం వద్ద ప్రచార రథంలో వేంచింపా చేయించి గిరిప్రదక్షిణ కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈ గిరి ప్రదక్షణ గంగాధర్ మండపం నుండి నందిమండపము బయలు వీరభద్రస్వామి రింగ్ రోడ్డు గుండా మల్లమ్మ కన్నీరు పంచ మఠాల మీదుగా రుద్ర పార్కు ఆలయ పుష్కరిణి నంది మండపము అక్కడ నుండి స్వామివారి ఆలయం కి చేరుకుంటుంది ప్రతి పౌర్ణమి రోజు శ్రీశైల గిరి ప్రదక్షణను నిర్వహించడం జరుగుతుంది లోక కళ్యాణార్థం ఈ గిరిప్రదక్షిణ దేవస్థానం వారు నిర్వహిస్తు న్నారు. ప్రదక్షణ చేయటం వల్ల కష్టాలు తొలగి సుఖసంతోషాలు భక్తుల్లో భక్తి భావాలు పెంపొందించడంతోపాటు ఆధ్యాత్మిక సేవను భక్తుల్లో అలవర్చుకునేందుకు ఈ గిరిప్రదక్షిణ ఎంతగానో ఉపయోగపడుతుంది అందుచేతనే ప్రతి పౌర్ణమికి దేవస్థానం వారు గిరిప్రదక్షిణ ను ఎంత వైభవంగా నిర్వహిస్తున్నారు. ఆలయ అధికారులు స్థానికులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు

కెవి సుబ్బారెడ్డి విద్యార్థినికి సాఫ్ట్‌వేర్ ఉద్యోగం

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : పట్టణంలోని కెవి సుబ్బారెడ్డి డిగ్రీ కళాశాలలో మూడవ సంవత్సరం బిబిఏ చదువుతున్న తనూజ అనే విద్యార్థిని అసెంచర్ కంపెనీలో సాఫ్ట్ వేర్ ఉద్యోగానికి ఎంపికైంది. సంవత్సరానికి 3.5 లక్షల ప్యాకేజీని ఆ విద్యార్థినికి వేతనంగా సాఫ్ట్వేర్ కంపెనీ ప్రకటించింది. ఈ సందర్భంగా విద్యార్థి తనూజకు తల్లిదండ్రుల సమక్షంలో కాల్ లెటర్ ను కళాశాల ప్రిన్సిపల్ శ్రీనాథ్ రెడ్డి, డైరెక్టర్ భూమా శ్రీనివాస్ రెడ్డి లు అందజేశారు. ఈ సందర్భంగా కళాశాల విద్యార్థిని విద్యార్థులతో సమావేశం ఏర్పాటు చేసి కష్టపడి బాగా చదువుకొని తనూజ లాగానే అందరూ ఉన్నత స్థాయికి చేరుకోవాలన్నారు. తద్వారా తల్లిదండ్రుల ఆశలు సఫలీకృతం అవుతాయన్నారు. అనంతరం సాఫ్ట్వేర్ ఉద్యోగానికి ఎంపికైన తనుజను కళాశాల అధ్యాపక బృందం, విద్యార్థిని విద్యార్థులు అభినందించారు. కళాశాల డైరెక్టర్ ఓబన్న ఉన్నారు.

ఓటర్ నమోదును పారదర్శకంగా నిర్వహించాలి

విశాలాంధ్ర - రుద్రవరం : మండల పరిధిలోని ఆయా గ్రామాలలో బూతులెవెల్ అధికారులు చేపడుతున్న ఓటర్ నమోదు సర్వే ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలని నంద్యాల సబ్ కలెక్టర్, ఆళ్లగడ్డ ఎన్నికల పర్యవేక్షణ అధికారి శ్రీనివాసులు తెలిపారు. మండలంలోని నరసాపురం, ఆర్ నాగులవరం, కొండమాయపల్లె గ్రామాలలో బూతు లెవల్ అధికారులు చేపడుతున్న ఓటర్ నమోదు సర్వే ప్రక్రియను మంగళవారం ఆయన పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో ఇంటింటికి తిరిగి ఓటర్ నమోదు సర్వే ప్రక్రియ ఎలాంటి తప్పులు లేకుండా నిర్వహించాలని, 18 సంవత్సరాల నిండిన యువతీ యువకులను గుర్తించి వారికి కొత్తగా ఓటరు నమోదు చేయించాలని, తప్పులు లేకుండా పారదర్శకంగా సర్వే నిర్వహించాలని సర్వే కు సంబంధించిన పలు అంశాలపై బూతు లెవెల్ అధికారులకు సూచించామన్నారు. ఆయన వెంట తహసిల్దార్ రవీంద్ర ప్రసాద్ వీఆర్వోలు ఓబయ్య, పుల్లయ్య,బూతు లెవెల్ అధికారులు తదితరులు ఆయన వెంట ఉన్నారు.

టీడీపీ అభ్యర్థిగా బరిలో ఉంటా

విశాలాంధ్ర - నంద్యాల : నంద్యాల టీడీపీ అభ్యర్థిగా బరిలో ఉంటానని దివంగత ఎమ్మెల్యే భూమా నాగిరెడ్డి తనయుడు, యువ నాయకుడు భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి పేర్కొన్నారు.నంద్యాల లోని కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. 2024 ఎన్నికలలో టీడీపీ అభ్యర్థిగా బరిలోకి దిగనున్నట్లు విఖ్యాత్ రెడ్డి తెలిపారు. తన తండ్రి భూమా నాగిరెడ్డి ఎంఎల్ఏగా ఉంటూ ప్రాణాలు వదిలిన నంద్యాలను వదిలే ప్రసక్తే లేదన్నారు. అధిష్టానం అశీసులు తనకే ఉన్నాయని, యువనేత నారా లోకేష్ బాబు ప్రోత్సహంతో తాను ఎన్నికలలో పోటీ చేస్తానన్నారు. భూమా నాగిరెడ్డి ఎక్కడైతే ప్రాణాలు వదిలాడో అక్కడ నుండి ఆయన కొడుకుగా నా రాజకీయ ప్రస్థానాన్ని కొనసాగిస్తానన్నారు. గత నాలుగు రోజులుగా జరుగుతున్న ప్రచారంపై వివరణ ఇస్తూ తన సోదరి భూమా అఖిలప్రియను ఆళ్లగడ్డ నియోజకవర్గం మీద దృష్టి పెట్టాలనే ఉద్దేశంతో అధినేత చంద్రబాబు చెప్పారే తప్ప తనను నంద్యాలలో తిరగొద్దని చెప్పలేదన్నారు. ఆరు నూరైనా మా నాన్న ఆశయం కోసం అందరం కలిసికట్టుగా పనిచేయాలన్నారు. చంద్రబాబును ముఖ్యమంత్రిగా చేయడమొక్కటే మన ధ్యేయంగా ఉండాలన్నారు. పార్టీ మినీ మేనిఫెస్టోను ప్రజలలోకి తీసుకొని వెళ్లాలన్నారు. త్వరలో ప్రతి వార్డు, ప్రతి గ్రామం పర్యటిస్తానని, టిడిపి అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. తెలుగుదేశం పార్టీ కార్యకర్తల కు భూమా కుటుంబ అభిమానులకు ఎల్లవుడు అండగా ఉంటానన్నారు.

విశాలాంధ్ర కర్నూలు
www.visalaandhra.com
కర్నూలు, బుధవారం 02, ఆగస్టు 2023

పాఠశాలకు తాళం వేసి నిరసన

విశాలాంధ్ర - హొళగుంద :మండలం లోని మడ్డి లింగద హల్లి పాఠశాలలో 85మంది విద్యార్థులు విద్యా భ్యాసం చేస్తున్నారనివిద్యార్థులకు తగ్గట్టుగా ఉపాధ్యాయులు లేక కేవలం కాంట్రాక్టర్ ఒక్క టీచర్ మాత్రమే పని చేస్తున్నాడని గ్రామ సర్పంచ్ సుధాకర్ పాఠశాల చైర్మన్లు చంద్ర నాగరాజు ఆరోపించారు. ఉపాధ్యాయుల సమస్యలను తీర్చాలంటూ మంగళ వారం పాఠశాలకు తాళం వేసి నిరసనచేశారు.సర్పంచ్ సుధాకర్ మాట్లాడుతూ ఉపాధ్యాయులను నియమించాలంటూ మండల విద్యాధికారులకు జిల్లా విద్యాధికా రులకు విన్నవించుకున్న ఫలితం లేకుండా పోయిందని వాపోయారు. టీచర్లను బదిలీ చేసి కాంట్రాక్టర్స్ టీచర్ను వదిలివేశారని ఇదెక్కడి న్యాయమనిప్రశ్నించారు. విద్యార్థులకు తగ్గట్టుగా ఉపాధ్యాయులు నియమించక విద్యార్థుల హక్కులను అధికారులు కాల రాస్తున్నారని ఆరో పించారు. ఉపాధ్యాయులు నియమించేం తవరకు పాఠశా లనుతెరవబోమంటూహెచ్చరించారు.విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులుమౌనిష్,రంగప్ప,నరసప్ప,శివ,మూకన్నా,మహేష్,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ప్రాజెక్టుకు నిధులు కేటాయించి పనులు ప్రారంభించాలి

విశాలాంధ్ర - ఆస్పరి : వేదవతి ప్రాజెక్టు నిర్మాణానికి నిధులు కేటాయించి నిలిచిపోయిన పనులను తక్షణమే ప్రారంభించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక సీపీఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో అత్యంత వెనుకబడిన ప్రాంతం ఆలూరు నియోజకవర్గమని, త్రాగునీటికి సైతం తుంగభద్ర దిగువ కాలువ మీద ఆధారపడి ఇక్కడి ప్రజలు జీవనం కొనసాగిస్తున్నారన్నారు. ప్రాజెక్టు నిర్మాణానికి రూ.1942 కోట్లు కేటాయించి పనులు ప్రారంభించడం జరిగిందన్నారు. ప్రాజెక్టు నిర్మాణ పనులు మెగా కంపెనీ కాంట్రాక్టర్‌కు అప్ప చెప్పడంతో కంపెనీ వారు 120 కోట్ల విలువ చేసే పైపు లైన్ పనులు చేశారు. ప్రభుత్వం కేవలం రూ.16 కోట్ల మాత్రమే బిల్లులు చెల్లించడంతో కాంట్రాక్టర్ పనులను అర్ధాంతరంగా వదిలివేసి వెళ్లడం జరిగిందన్నారు. ప్రాజెక్టు నిర్మాణంలో భూములు కోల్పోతున్న రైతులకు 2013 భూసేకరణ చట్టం ప్రకారం మెరుగైన నష్టపరిహారము ఇవ్వాలని, ఇప్పటి వరకు భూసేకరణ పూర్తి చేయకుండా, రైతులకు పరిహారం ఇవ్వకుండా, పునరావాసం కల్పించకుండా, ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని ఆరోపించారు. ప్రభుత్వాలు ఎన్ని మారినా, పాలకులు ఎందరొచ్చిన నియోజకవర్గ ప్రజల తలరాతలు మాత్రం మారడం లేదన్నారు. నిలిచిపోయిన వేదవతి ప్రాజెక్టు పనులను ప్రారంభించి సత్వరమే పూర్తి చేసి ఆలూరు నియోజకవర్గంలో అన్ని మండలాలకు సాగునీరు, త్రాగునీరు సాధనకై సీపీఐ ఆధ్వర్యంలో దశలవారీగా ప్రభుత్వం మీద ఒత్తిడి చేయడానికి వివిధ రూపాలలో ఆందోళన కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని, అందులో భాగంగా ఆగస్టు 3 వ తేదీ నాడు నియోజకవర్గంలో అన్ని గ్రామ/ వార్డు సచివాలయాల ముందు జరుగు ధర్నాల్లో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని బి.గిడ్డయ్య పిలుపునిచ్చారు. సీపీఐ మండల కార్యదర్శి విరుపాక్షి, ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి రమేష్, రైతు సంఘం మండల అధ్యక్షులు ఆంజనేయులు పాల్గొన్నారు.

విద్యుత్ కార్మికుల సమస్యలను పరిష్కరించండి

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : రాష్ట్రంలో విద్యుత్ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారం చేయకు ండా రాష్ట్రమంతా అంధకారం చేస్తామని విద్యుత్‌కార్మికుల జేఏసీ నాయకులు గణేష్ హెచ్చరించారు. మంగళ వారం విద్యుత్‌కార్మికులు తమ సమస్యలు పరిష్కారం చేయాలని కోరుతూ జేఏసీనాయకులు గణేష్ మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం అ ధి కారంలోకి వచ్చిన తరువాత విద్యుత్‌కార్మికుల సమస్యలు పరిష్కారం చేయడంలో పూర్తిగా విఫలం చెందారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా చాలా మంది విద్యుత్‌కార్మికులు ప్రమాదంలో మృతి చెందతే ఇంత వరకు వారికి కారుణ్య నియామ కాలు చేపట్టం లేదన్నారు.కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ కార్మికులను ఇంత వరకు రెగ్యులర్ చేయలేదని విమర్శించారు. పనికి తగ్గవేతనం ఇవ్వడం లేదని విమర్శించారు.సచివాలయంలో ఉద్యోగులను రెగ్యులర్ చేశారు కాని, విద్యుత్‌కార్మికులను రెగ్యులర్ చేయలేదన్నారు. పీఆర్‌సీ ఏరాష్ట్రంలో లేని విధంగా ని బంధనలు పెట్టారన్నారు. విద్యుత్ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందన్నారు. ఈనెల 10 వరకు వరుసగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, 10వ తేదిదాటిన తరువాత ఆందోళన ఉధృతం చేయడమే కాకుండా రాష్ట్రమంతా అంధకారం చేస్తామని హెచ్చరించారు. పెద్దఎత్తున కార్మికులతోపాటు మహిళా కార్మికులు పాల్గొన్నారు.

జిల్లాలో జగనన్న సురక్ష కార్యక్రమం విజయవంతం

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : జిల్లాలో జగనన్న సురక్ష కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడం జరిగిం దని, ఈ కార్యక్రమం ద్వారా ప్రజలకు ఎటువంటి సర్వీస్ ఛార్జ్ తీసుకోకుండా 4,38,208 సర్వీసులు ఉచితంగా అందించామని జిల్లా కలెక్టర్ డా.జి.సృజన పేర్కొన్నారు. మంగళ వారం ఉదయం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో జగనన్న సురక్ష కార్యక్రమంపై జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్యతో కలిసి జిల్లా కలెక్టర్ డా.జి.సృజన పాత్రికేయుల సమావేశం నిర్వహించారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జూలై 1వ తేది నుండి జూలై 31వ తేది వరకు 25 మండలాలు, 4మున్సిపాలిటీల పరిధిలో ఉన్న 672 సచివాలయలలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు.జిల్లా యంత్రాంగం, మండల స్థాయి అధికారులు, గ్రామ స్థాయి, సచివాల యం స్థాయి అధికారులు అందరూ టీంగా ఏర్పడి పూర్తి స్థాయిలో విజయవంతం చేశారన్నారు. ప్రభుత్వ పాలన ప్రజలకు మరింత దగ్గరగా చేసే విధంగా ఈ కార్యక్రమం జరిగిందన్నారు.. సచివాలయ పరిధిలో ఉన్న ప్రతి ఇంటికి ముందుగానే వెళ్లి వారికి కావాల్సిన సర్వీసులు ఏవైనా ఉన్నాయా అని తెలుసుకుని, సుమోటోగా వాలంటీర్ ద్వారా అప్లికేషన్ పెట్టించామన్నారు.672 సచివాలయాల్లో ఈ కార్యక్రమం విజయవంతంగా పూర్తి చేసి 4,38,208 సర్వీసులు అందించామన్నారు. వచ్చిన అప్లికేషన్స్‌లో 98.48 శాతం సర్వీసులను ప్రజలకు ఎటువంటి సర్వీస్ ఛార్జ్ లేకుండా ఉచితంగా అందించా మన్నారు. 4,38,208 సర్వీసులు జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా డెలివరీ చేయడం జరిగిందని విద్యా సంవత్సరం, ఆర్థిక సంవత్సరం ప్రారంభం కనుక ప్రజలకుఈ క్యాంపులు బాగా ఉపయోగపడ్డాయన్నారు. కార్యక్రమాలలో ఏ ఇంటి వారైనా ఫిర్యాదు ఇచ్చినట్లయితే సదరు సమస్య పరిష్కారం అయిందని వారికి తెలియజేయడంతో పాటు పరిష్కారం కాని వాటిని ఏ కారణం చేత పరిష్కారం కాలేదని వారికి తెలియజేయడానికి ఈ క్యాంపులు, ఇంటింటి సర్వే చాలా ఉపయోగపడ్డాయని, అదే విధంగా ప్రజలకు ఏవైతే హక్కుగా అందాలో వాటిని అందజేయడానికి ఈ క్యాంపులు ఎంతగానో ఉపయోగపడ్డాయని జిల్లా కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. సిపిఓ అప్పలకొండ, జిల్లా పరిషత్ సీఈఓ నాసర రెడ్డి పాల్గొన్నారు.

పత్తి రైతులను ఆదుకోవాలి

విశాలాంధ్ర - దేవనకొండ : నష్టపోయిన పత్తిరైతులను ఆదుకోవాలని ఏపీ రైతుసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జగన్నాథం ప్రభుత్వాన్ని కోరారు.దేవనకొండపరిసర ప్రాంతంలో పత్తి పొలాలను జిల్లా సహాయకార్యదర్శి ఎం. జగదీష్‌తో కలసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోజురోజుకు రైతు పరిస్థితి దిగజారిపోతున్నదని, అప్పుల్లో కోరుకొని వ్యవసాయంలో వచ్చిన నష్టాల వల్ల ఆర్థికంగా మరింత దీనంగా మారుతోందన్నారు. గత ఖరీఫ్ సీజన్లో పత్తి పంట దిగుబడి రాక రైతులు తీవ్రంగా నష్టపోయారని,ఎకరానికి రెండు క్వింటాల్ కూడా దిగుబడి రాలేదని నష్టపోయిన పంటలను అంచనా వేసి నివేదిక పంపాల్సిన అదికారుల నిర్లక్ష్యంతో పంటలబీమా రాలేదన్నారు. నలభై వేల ఎకరాలు పత్తిపంట వేసి రైతులు నష్టపోయినా ఒక్క రూపాయి కూడా బీమా ఇవ్వలేదన్నారు. ఈ ఏడాది పత్తి విత్తనం ఒక ఎకరాకు మూడుసార్లు నాటిన కుడా సరిగా రాలేదని ఎకరానికి రూ.20 వేలు పైగా పెట్టుబడి వచ్చిందన్నారు. 106 చెరువులకు నీళ్లు ఇస్తామని చెప్పి నాలుగు సంవత్సరాలు గడిచిన ఇప్పటిదాకా ఇవ్వలేదన్నారు. 106 చెరువుల నింపి సాగు,త్రాగు నీరు ఇవ్వాలన్నారు. పెండింగ్‌లో ఉన్న హంద్రీనీవా ప్రాజెక్టు పనులను తక్షణమే పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల సహాయకార్యదర్శి వెంకటేశ్వరరెడ్డి ,రైతుసంఘం మండల అధ్యక్ష,కార్యదర్శులు ఇబ్రహీం, శివశంకర్, నజీర్, ఈరన్న, సోమన్న,వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

విశాలాంధ్ర - పత్తికొండ : భవన నిర్మాణ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పి.రామచంద్రయ్య డిమాండ్ చేశారు. మంగళవారం కన్యకా పరమేశ్వర కళ్యాణ మండపంలో ఏపీ బిల్డింగ్ వర్కర్స్ యూనియన్, మరియు ఏఐటీయూసీల ఆధ్వర్యంలో భవన నిర్మాణ కార్మికులకు అవగాహన సదస్సు ఏఐటీయూసీ తాలూకా అధ్యక్షులు నెట్టికంటయ్య అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సదస్సుకు ముఖ్య అతిథులుగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పి.రామచంద్రయ్య, సిపిఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రహిమాన్ లు హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు నిధులను పక్కదారి పట్టించడం తగదని, భవన నిర్మాణ కార్మికుల కు కేటాయించిన నిధులను సంక్షేమ బోర్డు ద్వారా ప్రతి కార్మికుడికి అందజేయాలని డిమాండ్ చేశారు. భవన నిర్మాణ కార్మికులకు ప్రమాద భీమా ను వర్తింపజేయాలని డిమాండ్ చేశారు.అధికార పార్టీ నాయకులు అక్రమంగా ఇసుక సరఫరా చేస్తూ కోట్లాది రూపాయలు దండుకుంటున్నారని విమర్శించారు.జగన్ ప్రభుత్వంలో ఇసుక కొరత కారణంగా భవన నిర్మాణ కార్మికులకు ఉపాధి అవకాశాలు లభించక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. రెవెన్యూ డివిజన్ కేంద్రమైన పత్తికొండలో లేబర్ ఆఫీస్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా డిప్యూటీ కార్యదర్శి కృష్ణయ్య, తాలూకా కార్యదర్శి రంగన్న, సిపిఐ మండల కార్యదర్శి డి.రాజా సాహెబ్, సిపిఐ జిల్లా సమితి సభ్యులు గురుదాస్, కారన్న, పెద్ద ఈరన్న, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు. నూతన కమిటీ ఎన్నిక:- భవన నిర్మాణ కార్మిక సంఘం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎంపిక చేయడం జరిగింది. భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులుగా షేక్షావలి, గౌరవ అధ్యక్షులుగా గుండు భాష, ఉపాధ్యక్షులుగా రవి, రసూల్, రంగన్న, ప్రధాన కార్యదర్శిగా బీ.టీ. వీరేశ్, సహాయ కార్యదర్శిలుగా రంగస్వామి, మసాల రమేష్, భూమా, కోశాధికారిగా రామాంజనేయులు ను ఎన్నుకున్నారు.

ప్రతిభ చూపిన ఢిల్లీ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు

విశాలాంధ్ర - కర్నూలు లీగల్ : కర్నూలు జిల్లా గార్గేపురం లోని

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 29 మరియు 30 తేదీలలో జరిగిన 6 వ ఆంధ్రప్రదేశ్ అంతర్ జిల్లాల రోప్ స్కిప్పింగ్ పోటీలలో ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ కు చెందిన విద్యార్థులు కర్నూలు జిల్లా తరఫున ప్రాతినిధ్యం వహించి రాష్ట్రస్థాయి రోప్ స్కిప్పింగ్ పోటీల్లో వలు వ్యక్తిగత విభాగాల్లో పతకాలు సాధించినట్లు ప్రిన్సిపల్ జాస్మిత్ కౌర్ తెలిపారు. పతకాలు సాధించిన వారిలో 10సంవత్సరాలలోపు బాలికల విభాగంలో లాస్య ప్రియ బంగారు పతకం సాధించగా,12సంవత్సరాల లోపు బాలుర విభాగాల్లో అక్షిత్ బంగారు పతకం సాధించగా, బాలికల సమీక్ష , బాలుర విభాగంలో అనిరుద్ కాంస్య పతకాలు సాధించారు. ఈ సందర్భంగా పథకాలు సాధించిన క్రీడాకారులను అభినందిస్తూ చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణించే విధంగా తమ యాజమాన్యం ప్రోత్సహిస్తుందని తెలిపారు.

కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర - కోసిగి : నాసిరకంగా తరగతి గదుల నిర్మాణం చేపట్టిన కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ తాలూకా అధ్యక్షులు వీరేష్ డిమాండ్ చేశారు. మంగళవారం కుమ్మరి గిరి వీధిలో ఉన్న జేబీఎం పాఠశాలలో తరగతిగది పైకప్పు పెచ్చులూడి పడటంతో విద్యార్థులకు చిన్న గాయాలయ్యాయి. సంఘటన స్థలాన్ని పరిశీలించి విద్యార్థులతో మాట్లాడడం జరిగిందన్నారు. గత ప్రభుత్వంలో పాఠశాలల నిర్మాణం చేపట్టడం జరిగిందని ఎనిమిది సంవత్సరాలు పూర్తికాకుండానే తరగతి గది పైకప్పు పెచ్చులూడి పడటం బాధాకరమన్నారు. నాసిరకంగా పనులు చేసినటువంటి కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకుని మరమ్మత్తులు చేయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇలాంటి సమస్యలు మరోసారి పునరావృతం అయితే ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు వీరేష్ , పురుషోత్తం,నరసింహులు,నాయుడు తదితరులు పాల్గొన్నారు.

వ్యాపార కేంద్రాలుగా బీఈడీ కళాశాలలు

విశాలాంధ్ర - ఆదోని రూరల్ : జిల్లా పరిధిలోని బీఈడీ కళాశాలలో వ్యాపార కేంద్రాలుగా నెలకు పోవడం సిగ్గుచేటనే ఆర్పిఎస్ఎఫ్ విద్యార్థి సంఘం రాష్ట్ర కార్యదర్శి అఫ్రిద్,ఉపాధ్యక్షుడు నవీన్ కుమార్ అన్నారు. మంగళవారం స్థానిక ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. జిల్లాలోని ఆదోని, ఎమ్మిగనూరు నియోజకవర్గ కేంద్రాలలో ఉన్న బీఈడీ కళాశాలలు వ్యాపార కేంద్రాలుగా నెలకొల్పు కోవడం దారుణం అన్నారు. రాయలసీమ యూనివర్సిటీ విధించిన ఫీజుల కంటే అధికంగా వసూలు చేయడం, తరగతులు నిర్వహించకుండా బ్లాక్ టీచింగ్ నిర్వహించకుండా దూరవిద్య తరహాలో కళాశాల నడుపుతూ సొమ్ము పోగు చేసుకుంటున్నారని విమర్శించారు. సంబంధిత ఘటనపై యూనివర్సిటీ అధికారులకు విన్నవించిన స్పందించకపోవడంతో దుందుకు దొందే అన్నట్టు వారి వైఖరి ఉందని విమర్శించారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి సంబంధిత కళాశాలపై విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో కళాశాల ముందు బైఠాయించే ఉద్యమాన్ని చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బాలు,రామలింగ, వినోద్ ,వీరేష్ తదితరులున్నారు.

టిడ్కో గృహాల్లో - మౌలిక వసతులు కల్పించాలి

విశాలాంధ్ర -ఎమ్మిగ నూరు : ఎమ్మిగనూరు పట్టణంలో నిర్మించిన టిడ్కో గృహాలలో 2000 పైగా లబ్ధిదారులకు పంపిణీ చేశారు కానీ టిడ్కో గృహాలలో మౌలిక వసతులు త్రాగునీరు, విద్యుత్,డ్రైనేజీ సదుపాయాలు లేకపోవడంతో లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వెంటనే వారికి మౌలిక వసతులు కల్పించాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పంపన్నగౌడ్ డిమాండ్ చేశారు. మంగళవారం సీపీఐ పట్టణ సమితి ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమం నుద్దేశించి సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పంపన్న గౌడ్, సీపీఐ పట్టణ కార్యదర్శి జీ రంగన్నలు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో ఎమ్మిగనూరు పట్టణంలో గూడు లేని నిరుపేదలకు గూడు నిర్మించాలని లక్ష్యంతో గత ప్రభుత్వ హయాంలో 4272 టిడ్కో గృహాలను నిర్మించడం జరిగిందని,వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 3 సంవత్సరాల తర్వాత శివన్న నగర్ లో నిర్మించిన 2000 టిడ్కో గృహాలను గత 8 నెలల క్రితం ఆ గృహాలకు మౌలిక సదుపాయాలు కల్పించకుండా ఆగ మేఘాల మీద పురపాలక శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ చేతుల మీదుగా లబ్ధిదారులకు పంపిణీ చేసి,చేతులు దులుపుకోవడం జరిగిందన్నారు.పంపిణీ చేసిన గృహాలకు ఇప్పటివరకు కనీస మౌలిక వసతులైన తాగనీరు,డ్రైనేజ్, విద్యుత్,లాంటి సౌకర్యం కల్పించలేకపోవడంతో టిడ్కో గృహాల్లోకి లబ్ధిదారులు వెళ్లలేకపోతున్నారని వారు తెలిపారు.మున్సిపల్ కమిషనర్ టిడ్కో గృహాలకు మౌలిక సదుపాయాలు కల్పించాలని సీపీఐ నాయకులు కోరితే ముందుగా లబ్ధిదారులు టిడ్కో గృహాల్లో చేరిన తర్వాత సదుపాయాలు కల్పిస్తామని చెప్పారన్నారు. తక్షణమే స్పందించి టిడ్కో గృహాలకు తాగునీరు విద్యుత్ డ్రైనేజ్ సదుపాయం కల్పించే, లబ్ధిదారులు చేర్చాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున సీపీఐ ఆధ్వర్యంలో చేపడతామని వారు హెచ్చరించారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. సీపీఐ మండల కార్యదర్శి బీటీ చిన్నన్న,రైతు సంఘం తాలూకా కార్యదర్శి కెసి జబ్బర్,ఏఐటీయూసీ తాలూకా అధ్యక్ష కార్యదర్శులు వీరేష్, తిమ్మ గురుడు, ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి విజయేంద్ర,రంగస్వామి ,సీపీఐ నాయకులు మల్లికార్జున గౌడ్,కాజా, వీరేశు, నరసింహులు, రామాంజి,శంకర్, నాయుడు,మాలిక్ ఇస్మాయిల్, ఎల్లప్ప,భాష, ఖాదర్, తదితరులు పాల్గొన్నారు

ప్లాస్టిక్ నిషేధంపై దుకాణదారులకు అవగాహన

విశాలాంధ్ర - కోడుమూరు : ఆగస్టు 15వ తేదీ నుంచి నియోజకవర్గ కేంద్రమైన కోడుమూరు పట్టణంలో ప్లాస్టిక్ నిషేధం విధించిన విషయంపై గ్రామ పంచాయతీ కార్యనిర్వహణ అధికారి అజయ్ భాస్కర్ ఆధ్వర్యంలో కూరగాయల వ్యాపారస్తులు,హోటల్లు, తదితర వ్యాపార దుకాణదారుల యజమానులకు ప్లాస్టిక్ నిషేధం పట్ల అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మంగళవారం పట్టణంలోని ప్రధాన వీధుల్లోని వ్యాపార సంస్థల యజమానులను కలుసుకొని ప్లాస్టిక్ నిషేధం తప్పనిసరిగా అమలు చేయాలని ఆయన కోరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆగస్టు 15 నుంచి ప్లాస్టిక్ సంచులు, గ్లాసులు,ప్లేట్లు,కవర్లు వ్యాపారస్తులు ఎవరు వినియోగదారులకు విక్రయించరాదని హెచ్చరించారు. ప్లాస్టిక్స్ కవర్లు వినియోగించే వినియోగదారులు కూడా 15నుంచి నిషేధ అమలుకు అధికారులకు సహకరించాలన్నారు.గ్రామపంచాయతీ నిబంధనలు పాటించని అన్నిరకాల వ్యాపార స్తులకు 1000 రూపాయల నుండి పదివేల వరకు,ఫంక్షన్ హాల్స్,కల్యాణ మండపాల నిర్వాహకులకు పదివేల నుంచి 30 వేల వరకు,ప్రజలు వినియోగదారులకు రూ.100లు నుంచి వెయ్యి రూపాయల వరకు జరిమానాలు విధిస్తున్నట్లు వివరించారు. ముఖ్యంగా శుభకార్యాల వేళల్లో కళ్యాణ మండపాల నిర్వహకులు ప్లాస్టిక్ నిషేధం విధించిన విషయంపై ప్రజలకు తెలియజేసి ప్లాస్టిక్ నిషేధాన్ని పటిష్టంగా అమలు చేసేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. శానిటరీ ఇన్స్పెక్టర్‌వెంకటేశ్వర్లుగ్రామపంచాయతీసిబ్బందిపీతలు పాల్గొన్నారు.

తుది ఓటర్ల జాబితాను రూపొందించేలా చర్యలు

విశాలాంధ్ర - ఆదోని : ఇంటింటి సర్వే మరియు స్పెషల్ సమ్మరీ రివిజన్ - 2024 కార్యక్రమాన్ని విజయవంతంగా ఎటువంటి లోపాలకు ఆస్కారం లేకుండా పటిష్టమైన తుది ఓటర్ల జాబితాను జనవరి 5 వ తేది 2024 సంవత్సరమున ప్రచురించేందుకు తగిన చర్యలు చేపడుతున్నామని, అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు కూడా అందుకు సహకరించాలని ఆదోని సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం ఏమ్మిగనూరు తహసీల్దారు కార్యాలయంలో స్పెషల్ సమ్మరీ రివిజన్ 2024 పై తహశీల్దార్లు అంజనేయులు, వేణుగోపాల్ శర్మ, నిత్యానంద రాజు, ఎలక్షన్ తహశీల్దార్ గురు రాజారావుతో కలిసి అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. సబ్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రధాన ఎన్నికల అధికారి వారి ఆదేశాల మేరకు స్పెషల్ సమ్మరీ రివిజన్ 2024లో ఎక్కడ కూడా ఎటువంటి పొరపాట్లకు తావివ్వకుండా బాధ్యతాయుతంగా నిర్వహిస్తామని సబ్ కలెక్టర్ పేర్కొన్నారు. ఎఈఆర్వో, బూత్ లెవెల్ అధికారులకు ఇప్పటికే స్పెషల్ సమ్మరీ రివిజన్ 2024 కి సంబంధించిన శిక్షణ తరగతులు నిర్వహించామని, ఆగస్టు 21, 2023 వరకు బూత్ లెవెల్ స్థాయి అధికారులతో ఇంటింటి ఓటర్ల పరిశీలన చేయడం జరుగుతుందని, ఆ తర్వాత అందుకు సంబంధించిన మార్పులు, చేర్పులు, తొలగింపులు చేయడం జరుగుతుందన్నారు. బూత్ లెవెల్ స్థాయి అధికారులతో ఇంటింటి ఓటర్ల పరిశీలన చేస్తున్న సమయంలో రాజకీయ పార్టీల ప్రతినిధులకు ఎటువంటి అపోహాలు ఉండకుండా అన్ని రకాల పార్టీలకు సంబంధించిన వారు బూత్ లెవెల్ ఏజెంట్లను నియమించుకొని వారు కూడా భాగస్వాముల అయ్యేలా చూడాలని సదరు బూత్ స్థాయి ఏజెంట్ల జాబితానుఎన్నికల అధికారి గుర్తింపు పొందిన అన్ని పార్టీల నాయకులు బూత్ లెవల్ ఏజెంటులను నియమించి వారి జాబితాను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మినహా, మిగిలిన పార్టీ వారు సమర్పించలేదు కావున గుర్తింపు పొందిన అన్ని పార్టీల నాయకులు బూత్ లెవల్ ఏజెంటులను నియమించి వారి జాబితాను కార్యాలయం కు సమర్పించి సహకరించాలని సబ్ కలెక్టర్ పార్టీ నాయకులు సూచించారు. ఇంటింటి సర్వే మరియు స్పెషల్ సమ్మరీ రివిజన్ - 2024 కార్యక్రమం గురించి ప్రజలలో అవగాహన కలిగించే విధం గా చర్యలు తీసుకోవాలని, పోలింగ్ స్టేషన్లకు కొన్ని ప్రాంతాలలో వెళ్లడానికి సరైన మార్గం లేదని అటువంటి వాటిని మార్చి వేరే ప్రదేశంలో ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు సబ్ కలెక్టర్ దృష్టికి తీసుకొని రాగా ఇంటింటి సర్వే మరియు స్పెషల్ సమ్మరీ రివిజన్ - 2024 కార్యక్రమం గురించి పాంప్లెట్స్, పత్రిక ప్రకటన, సిటీ కేబుల్ ఛానల్, సినిమా థియేటర్లో స్లైడ్స్,ఎఫ్ఎం రేడియోల మాధ్యమాల ద్వారా అవగాహన కల్పించే విధంగా చర్యలులి లితీసుకుంటామని అదే విధంగా అటువంటి పోలింగ్ స్టేషన్ల గురించి తగిన చర్యలు తీసుకుంటామని రాజకీయ పార్టీల ప్రతినిధులకు సబ్ కలెక్టర్ తెలిపారు.సమావేశంలో వైయస్సార్ కాంగ్రెస్‌పార్టీ నుండి బుట్టరంగయ్య, తెలుగుదేశం నుండి మహేబబ్ బాషా, తదితరులు పాల్గొన్నారు.

గడ్డివాములు దగ్ధం

విశాలాంధ్ర - హొళగుంద : హెలగుంద సిద్ధేశ్వర కొండ పక్కలో వేసిన గడ్డివాములకు ఆకస్మికంగా నిప్పు అంటుకొని మంగళవారం పూర్తిగా దగ్ధమయ్యాయి రైతులు తోటల సిద్ధప్పకు చెందిన ఐదు ఎకరాల వరిగడ్డి వందవాగా లిబోయ తాయన్నకు చెందిన రెండు ఎకరాల వరిగడ్డి పూర్తిగా కాలి బూడిద కావడంతో లక్షలాది రూపాయల ఆస్తి నష్టం జరిగిందని బాధితులు పేర్కొన్నారు సమాచారం అందుకున్న వెంటనే ఆలూరు అగ్నిమాపక యంత్రం వచ్చి మంటలను ఆపివేయడంతో పెద్ద ప్రమాదం తప్పింది బాధితులకు వెంటనే ఆర్థిక సహాయం అందించాలని అలాగే సంబంధిత అధికారులుపశు గ్రాసాన్ని ఉచితంగా పంపిణీ చేయాలని ప్రజలు డిమాండ్ చేశారు.

అధ్యాపకురాలు మద్రి శ్రీలక్ష్మి కి డాక్టరేట్

విశాలాంధ్ర - కర్నూలు సిటీ : స్థానిక జి. పుల్లయ్య ఇంజనీరింగ్ కళాశాల సి.యస్.ఇ విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ మద్రి శ్రీలక్ష్మి తన పరిశోధనకు గాను డాక్టరేట్ అవార్డు సాధించారు. శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ వారు జారీ చేసిన నోటి ఫికేషన్ ద్వారా పి.హెచ్‌డి పూర్తిచేసి డాక్టరేట్ అవార్డును సొంతం చేసుకున్నారు. ఎస్కేయూ అనంతపురం కంప్యూటర్ సైన్స్ విభాగంలో విధులు నిర్వహిస్తున్న డాక్టర్ కెజియ రాణి గారి పర్యవేక్షణలో "యాన్ ఇంప్రూవ్డ్ ఎనర్జీ ఎఫిషియన్సీ విత్ ఐఓటి స్కేలబిలిటీ ఇన్ వైర్లెస్ సెన్సార్ నెట్వర్క్" అనే అంశంపై విస్తృత పరిశోధన జరిపినందుకుగాను పిహెచ్‌డి అవార్డు అందుకున్నారు.గతంలో నెట్వర్కింగ్ పై అనేక అంతర్జాతీయ జనరల్స్ లో శ్రీలక్ష్మి పరిశోధన పత్రాలు ప్రచురితమయ్యాయి.వీరికి డాక్టరేట్ రావడం పట్ల కళాశాల వ్యవస్థాపకులు జి.పుల్లయ్య,ఛైర్మన్ జి.వి.యం మోహన్‌కుమార్,తోటి అధ్యాపకులు, శ్రేయోభిలాషులు,కుటుంబ సభ్యులు శుభాకాంక్షలు తెలియజేశారు. కుటుంబ సభ్యుల ప్రోత్సాహంతోనే నేను ఈ డాక్టరేట్ అవార్డు సాధించగలిగానని డాక్టర్ లక్ష్మి ఆనందాన్ని వ్యక్తంజేశారు

బదిలీపై వెళ్లిన డాక్టర్‌కు ఘన సన్మానం

విశాలాంధ్ర - క్రిష్ణగిరి : క్రిష్ణగిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తూ బదిలీపై దైవదిన్య ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లిన డాక్టర్ మహేష్ ప్రసాద్ కు సిబ్బంది ఘన సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా గత ఐదు సంవత్సరాలుగా క్రిష్ణగిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 36 గ్రామాలకు వైద్య సేవలు అందించిన ఘనత డాక్టర్ మహేష్ ప్రసాద్ కు ఉందని నూతనంగా బాధ్యతలు తీసుకున్న డాక్టర్ ప్రదీప్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మండల అధ్యక్షులు వెంకటరామిరెడ్డి పాల్గొని డాక్టర్‌ను ఘనంగా సన్మానించారు.ఆయన మాట్లాడుతూ ఆరోగ్యం మహాభాగ్య మని పెద్దలు చెప్పే విధంగా డాక్టర్ల దేవుడు అంటూ ప్రజలు భావిసా_రన్నారు. మండలానికి రవాణా సౌకర్యం లేకున్నా ఎంతోప్రయాసతో రోగులకు వైద్యం అందించి క్రిష్ణగిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఓపి పెంచి రూపురేఖలు మార్చారన్నారు ఎప్పుడు డాక్టర్ అందు బాటులో ఉంటాడని ప్రజలకు నమ్మకం కలిగించిన వ్యక్తి డాక్టర్ హేష్ ప్రసాద్ అన్నారు. బదిలీలు సర్వసాధారణమైనవి కనుక ఎక్కడికి వెళ్లినా బాధ్యతలు మరవకూడదన్నారు. వచ్చిన వ్యక్తి కూడా ఇలాగే ప్రజలకు అందుబాటులో ఉండి వైద్యం అందించాలని ఆయన కోరారు. హాస్పటల్ సిబ్బంది మరియు అభిమానులు ఆయన చేసిన సేవలను జ్ఞాపకం చేసుకుంటూ కొనియాడారు. హాస్పిటల్స్ సిబ్బంది, ఏఎన్ఎంలు,ఆశవర్కర్లు పాల్గొన్నారు.

గ్రామాల్లో మౌలిక వసతులు కల్పించాలి

విశాలాంధ్ర - పెద్దకడబూరు : మండల పరిధిలోని వివిధ గ్రామాలలో మౌలిక వసతులు కల్పించాలంటూ మంగళవారం మండల కేంద్రమైన పెద్దకడబూరులోని స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఎదుట సీపీఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్య వర్గ సభ్యులు భాస్కర్ యాదవ్, మండల కార్యదర్శి వీరేష్, సహాయ కార్యదర్శి చంద్ర, రైతు సంఘం తాలూకా కార్యదర్శి ఆంజనేయ మాట్లాడుతూ మండల పరిధిలోని వివిధ గ్రామాలలో డ్రైనేజీ, వీధి దీపాలు, తాగునీటి సమస్యలు ఎక్కువగా ఉన్నాయని తెలిపారు. గ్రామాల్లో వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని పారిశుధ్యం నెలకొల్పాలని డిమాండ్ చేశారు. కొన్ని గ్రామాల్లో పారిశుధ్యం లోపించినా పంచాయతీ కార్యదర్శులు పట్టించుకోవడం లేదన్నారు. పెద్దకడబూరులో డ్రైనేజీలలో పూడిక పేరుకోపోయిందని కానీ వాటిని తీయకపోవడంతో మురుగు నీరు రోడ్లపై ప్రవహిస్తున్నాయని పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసులుకు విన్నవించినా పట్టించుకోవడం లేదని విమర్శించారు.నాయకులు గోపాల్, తిక్కన్న, రామాంజనేయులు, వీరేష్, సర్దాజ్ పటేల్, నర్సింహులు, హనుమంతు, రెక్కల గిడ్డయ్య తదితరులు పాల్గొన్నారు.